**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 324 | మంగళవారం 01-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## మనకూ బంకర్ బస్టర్ బాంబులు

**అమెరికా తరహాలో అభివృద్ధిపై భారత్ దృష్టి**

**7,500 కిలోల వార్‌హెడ్ మోసుకెళ్లేలా అగ్ని-5లో మార్పులు**

**న్యూఢిల్లీ, జూన్ 30:** ఇటీవల ఇరాన్‌లోని అణు కేంద్రాలపై అమెరికా ప్రయోగించిన బంకర్ బస్టర్లు తీవ్ర నష్టం కలిగించాయి. దీంతో వాటి సత్తా ఏమిటో ప్రపంచానికి తెలిసింది. ఈ నేపథ్యంలో భారత్ కూడా అమెరికా తరహాలో బంకర్ బస్టర్ బాంబుల తయారీపై దృష్టిపెట్టింది. అయితే వీటిని యుద్ధ విమానాలపై నుంచి కాకుండా క్షిపణుల ద్వారా ప్రయోగించేందుకు వీలుగా అగ్ని-5 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిలో మార్పులు చేస్తున్నట్టు తెలిసింది. దీనికోసం ఇప్పటికే రంగంలోకి దిగిన డీఆర్‌డీవో భారీ బంకర్ బస్టర్ బాంబును మోసుకెళ్లేందుకు వీలుగా అగ్ని-5 మిస్సైల్‌లో మార్పులు చేస్తోంది. ప్రస్తుతం అగ్ని-5 క్షిపణి గరిష్ఠంగా 5 వేల కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు. అణ్వాయుధ ప్రయోగాల కోసం దీన్ని రూపొందించారు. అయితే ఈ అణు వార్‌హెడ్ స్థానంలో 7,500 కిలోల బరువుండే బంకర్ బస్టర్ బాంబులను మోసుకెళ్లగలిగేలా డీఆర్‌డీవో మార్పులు చేస్తోంది. కాంక్రీటు గోడలతో శత్రు దుర్భేధ్యంగా నిర్మించిన భూగర్భ కేంద్రాల (బంకర్లు)ను సైతం ధ్వంసం చేసేలా దీన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో దీని పరిధిని కూడా 2,500 కిలోమీటర్లకు కుదించారు.

## సీఎం మార్పు అధిష్ఠానం చేతుల్లో!

**కర్ణాటక నేతలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే స్పష్టం**

**ఖర్గే కాకుంటే.. ఇంకెవరు హైకమాండ్?: బీజేపీ**



**బెంగళూరు, జూన్ 30:** కర్ణాటకలో సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారంపై కాంగ్రెస్ ఖర్గే స్పందించారు. అలాంటి అంశాలపై అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుందన్నారు. 'అనవసర సమస్యలు' సృష్టించవద్దని పార్టీ నేతలకు హెచ్చరికలు చేశారు. ఖర్గే సోమవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. అక్టోబరులో రాష్ట్రంలో నాయకత్వ మార్పు ఉంటుందా అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. 'చూడండి, అది హైకమాండ్ చేతుల్లో ఉంటుంది. అధిష్ఠానంలో ఏం జరుగుతుందో ఇక్కడ ఎవరూ చెప్పలేరు. తదుపరి ఏ చర్య అయినా తీసుకొనే అధికారం వారికే ఉంటుంది' అన్నారు. ఖర్గే వ్యాఖ్యలపై ప్రతిపక్ష బీజేపీ నేత అశోక్ స్పందించారు. ఖర్గేకు కాంగ్రెస్ పార్టీకి యాక్సిడెంటల్‌గా అధ్యక్షుడు అయ్యారని వ్యాఖ్యానించారు. "పార్టీ అధ్యక్షుడు హైకమాండ్ కాకుంటే.. ఇంకెవరు" అని బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ప్రశ్నించారు. మరోవైపు ప్రభుత్వంలో చీలిక ఉందనే ప్రచారాన్ని సీఎం సిద్దరామయ్య కొట్టిపారేశారు. తమ ప్రభుత్వం రాయిలాగా ఐదేళ్లు ధ్రుడంగా ఉంటుందన్నారు. ఓ కార్యక్రమంలో శివకుమార్‌తో చేతులు కలిపి, పైకెత్తి ఐక్యతను చాటారు.

## సార్క్‌కు ప్రత్యామ్నాయంగా కొత్త గ్రూప్?

**దక్షిణాసియా దేశాలతో చైనా, పాక్, బంగ్లాదేశ్ మంతనాలు**

**భారత్‌కు కౌంటర్‌గా ఏర్పాటు యత్నాలు**

న్యూఢిల్లీ, జూన్ 30: భారతదేశం కీలక సభ్యదేశంగా ఉన్న సార్క్(దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం)కు ప్రత్యామ్నాయంగా మరో కూటమిని ఏర్పాటు చేసేందుకు చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ ప్రయత్నిస్తున్నాయి. పాకిస్థాన్‌కు చెందిన 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' కథనం మేరకు ఈ విషయంలో పాక్, చైనా చర్చలు కీలక దశకు చేరుకున్నాయి. ఇదే అంశంపై చైనాలోని కున్మింగ్‌లో జూన్ 19న నిర్వహించిన సమావేశంలో బంగ్లాదేశ్ కూడా భాగస్వామ్యమైంది. 'సార్క్‌లో సభ్యదేశాలుగా ఉన్న ఇతర దక్షిణాసియా దేశాలను కొత్త గ్రూప్‌లో చేరేలా ఆహ్వానించడమే కున్మింగ్ భేటీ లక్ష్యం' అని ఆ కథనం పేర్కొంది. శ్రీలంక, మాల్దీవులు, అఫ్ఘానిస్థాన్ సహా సార్క్ సభ్యదేశాలు కొత్త గ్రూప్‌లో చేరే అవకాశం ఉందని పేర్కొంది. కాగా, ఈ కథనాన్ని బంగ్లాదేశ్ ఖండించింది. సార్క్‌లో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్ఘానిస్థాన్, భూటాన్, నేపాల్, మాల్దీవులు సభ్యదేశాలుగా ఉన్నాయి.



- మరో 15 మంది కార్మికులు గల్లంతు
- కాలిన తీవ్ర గాయాలతో 30 మంది ఆస్పత్రిలో.. వారిలో 16 మంది పరిస్థితి విషమం
- సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో ఘోరం
- డ్రయ్యర్ పేలడంతో ఎగిసిన అగ్నికీలలు.. 2 కిలోమీటర్ల మేర కంపించిన భూమి
- కుప్పకూలిన పరిశ్రమ గెస్ట్ హౌస్.. అందులో ఉన్న జనరల్ మేనేజర్ మృతి
- పేలుడు సమయంలో విధుల్లో 155 మంది.. ముద్దలుగా మృతదేహాలు
- డీఎన్ఏ పరీక్షలకు చర్యలు.. రంగంలోకి దిగిన హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ బృందాలు
- మృతులు, క్షతగాత్రులు బిహార్, ఒడిసా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వాసులు
- ఘటనాస్థలిని సందర్శించిన మంత్రులు దామోదర, వివేక్, మాజీ మంత్రి హరీశ్
- సీఎస్ నేతృత్వంలో విచారణ కమిటీ.. ఘటనపై సీఎం దిగ్భ్రాంతి.. నేడు సందర్శన

# రసాయన పరిశ్రమలో పేలుడు..

## 19 మంది దుర్మరణం

**సంగారెడ్డి, మియాపూర్, జూన్ 30 :** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సిగాచి రసాయన పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి, 19 మంది దుర్మరణం పాలయ్యారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోయి, ముద్దలుగా కనిపించాయి. అగ్నికీలలు, పేలుడు ధాటికి పక్కనే ఉన్న భవనం కూలిపోవడం, పార్క్ చేసిన వాహనాలకు నిప్పంటుకోవడంతో.. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో 16 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇంకో 15 మంది కార్మికులు గల్లంతైనట్లు సమాచారం. రాత్రి కడపటి వార్తలందేసరికి కూడా పరిశ్రమలో శిథిలాల వెలికితీత కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 155 మంది ఉన్నట్లు తెలుస్తోంది. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయినట్లు అధికారులు చెబుతున్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదాలున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక దర్యాప్తులో ఎయిర్‌వాక్స్ పేలినట్లు పేర్కొన్నారు. సాయంత్రానికి అది డయ్యర్ పేలుడు అయ్యి ఉండొచ్చని, రియాక్టర్ కాకపోవచ్చని వెల్లడించారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. హైదరాబాద్ శివార్లలోని పాశమైలారంలో కొనసాగుతున్న సిగాచి పరిశ్రమలో.. ఉదయం షిఫ్ట్‌లో 6 గంటలకు పలువురు కార్మికులు విధులకు హాజరయ్యారు. జనరల్ షిఫ్ట్‌లో భాగంగా ఉదయం 9 గంటల నుంచి పలువురు కార్మికులు, సూపర్‌వైజర్లు, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది, అధికారులు లోనికి వచ్చారు. సరిగ్గా 9.10 గంటల సమయంలో భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు తీవ్రతతో 2 కిలోమీటర్ల వరకు భూమి కంపించింది. భారీ శబ్దం వినబడింది. పరిసర పరిశ్రమల్లోని కార్మికులు భూకంపం వచ్చిందంటూ బయటకు పరుగులు పెట్టారు. రోడ్డుపైన, పరిశ్రమల్లో పార్క్ చేసిన పలు వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. పేలుడు జరిగిన సమయంలో పరిశ్రమలో 155 మంది ఉన్నారని సమాచారం. ఈ ప్రమాదంలో హాజరు రికార్డు కూడా బుగ్గిపాలైందని తెలిసింది. పేలుడు సంభవించగానే.. అగ్నికీలలు వేగంగా వ్యాప్తిచెందాయి. పరిశ్రమలోని పార్కింగ్‌లో ఉన్న వాహనాలకు సైతం నిప్పంటుకోవడాన్ని బట్టి, తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఆ వెంటనే పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ అలుముకుంది. దీంతో అక్కడున్నవారికి ఏం జరిగింది? ఏం జరుగుతోంది? అనేది అర్థం కాలేదు. లోపల బాధితుల హాహాకారాలతో పరిసర ప్రాంతాలు దద్దరిల్లుతున్నా.. లోనికి వెళ్లలేనంతగా పొగ వ్యాప్తి చెందింది. దీంతో స్థానికులు డయల్-100కు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. స్థానిక పోలీసులతోపాటు.. రిజర్వ్ బలగాలు, 11 ఫైరింజన్లు, అగ్నిమాపక సిబ్బంది, హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సహాయ చర్యల్లో పాల్గొని మృత దేహాల వెలికి తీతను ప్రారంభించాయి.

## నేటి నుంచే తత్కాల్‌కు ఆధార్ లింక్

**సర్క్యులర్ జారీ చేసిన రైల్వే శాఖ**

**నేటి నుంచి అమల్లోకి రైలు చార్జీల పెంపు**

**ఏసీ- కి.మీ.కి 2 పైసలు.. నాన్ ఏసీ-1 పైసా**




**న్యూఢిల్లీ, జూన్ 30:** తత్కాల్ టికెట్ కోసం ఆధార్ నెంబరును తప్పనిసరి చేస్తూ రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయం మంగళవారం నుంచే అమల్లోకి రానుంది. తత్కాల్ టికెట్ కావాలనుకునే వారు ఆధార్ నెంబరును ఎంటర్ చేస్తే రిజిస్టర్ మొబైల్ నెంబరుకు ఓటీపీ వస్తుంది. దాని ఆ?ధారంగా టికెట్ మంజూరవుతుంది. తత్కాల్ టికెట్ల ప్రయోజనాన్ని అసలైన ప్రయాణికులు మాత్రమే పొందేలా ఈ మార్పులు చేసింది. బాట్ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించిన అనుమానాస్పద వ్యక్తులు టికెట్లు బుక్ చేస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకొంది. అలాంటి వ్యక్తులకు సంబంధించిన సుమారు 2.5 కోట్ల ఖాతాలను బ్లాక్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అందువల్ల ఐఆర్‌సీటీసీ ద్వారా తత్కాల్ ఇ-టికెట్ బుకింగ్ కోసం ఆధార్‌ను తప్పనిసరి చేసింది. రైల్వే కౌంటర్ వద్ద కూడా ఇదే విధానం అమలవుతుంది. తత్కాల్ టికెట్ బుకింగ్ ప్రారంభమైన మొదటి 30 నిమిషాలు ఆన్‌లైన్ వినియోగదారులకు, స్టేషన్లలోని కౌంటర్ల వద్ద నిలబడే వ్యక్తులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ట్రావెల్ ఏజెంట్లు, అధీకృత ఏజెన్సీలు అరగంట తర్వాత టికెట్లను బుక్ చేసుకోవచ్చు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం ముందుంటుంది..

హైదరాబాద్, జూన్ 30 : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు, పలు అభివృద్ధి పనులకు సంబంధించి సీపీఐ నేతలు సోమవారం జూబ్లీహిల్స్‌లో సీఎంని ఆయన నివాసంలో కలిశారు. అబ్దుల్లాపూర్‌మెట్, చేవెళ్ల, వరంగల్, భూపాలపల్లి, మేడ్చెల్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, పంచాయతీ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని, ఆర్టీసీలో యూనియన్ ఎన్నికలు



నిర్వహించాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు.

## గ్రూప్-1పై వాదనలు త్వరగా ముగించండి

**అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు: హైకోర్టు**



**హైదరాబాద్, జూన్ 30:** గ్రూప్-1 పరీక్షల పిటిషన్లపై వాదనలను త్వరగా ముగించాలని హైకోర్టు సంబంధిత న్యాయవాదులను సూచించింది. నియామకపత్రాల కోసం అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని గుర్తు చేసింది. సమాధాన పత్రాలు సరిగా దిద్దలేదని, మూల్యాంకనంలో అక్రమాలు, తుది అభ్యర్థుల సంఖ్యలో తేడాలు సహా అనేక లోపాలున్నాయని పేర్కొంటూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషన్‌లు పెండింగ్‌లో ఉన్నందున నియామక పత్రాలు ఇవ్వరాదని స్టే విధించింది. ఆ స్టే ఎత్తేయాలని కోరుతూ టీజీపీఎస్సీ మధ్యంతర దరఖాస్తు దాఖలు చేసింది. వీటిన్నింటిపై సోమవారం జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం విచారణ కొనసాగించింది. పిటిషనర్‌ల తరపున సీనియర్ న్యాయవాదులు జీ విద్యాసాగర్, సురేందర్‌రావు వాదనలు కొనసాగించారు. కోర్టు సమయం ముగియడంతో వాదనలు మంగళవారానికి వాయిదాపడ్డాయి.

# వడ్డీలు చెల్లిస్తూ సంక్షేమ పథకాల అమలు

**ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్: పొంగులేటి**

**వరంగల్ జిల్లాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**రాయపర్తి, హైదరాబాద్, జూన్ 30:** గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన రూ. 8లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్‌దేనన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో రూ. 14.17 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 20వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం పనులను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పాలకుర్తి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు యశస్వినిరెడ్డి, నాగరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జూన్ 29**
ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శాంతియుత దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ ఉద్యమకా రులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్ష శిబిరానికి మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి,సిపిఐ కార్యదర్శి చలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, బొడిగె సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు ఐటి పాముల ప్రభాకర్, పబ్బు స్వామి గౌడ్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు దుబ్బ దానయ్య,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల యాదగిరి, మండల అధ్యక్షుడు కూచిమల్ల నాగేష్ , రాపోలు పవన్ కుమార్ ,బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, సంఘాల నాయకులు హాజరై సంఘీ భావం తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి,సీలోజు శ్రీరాములు,కదిరేని స్వామి, ఐటిపాముల పుష్ప,ఎక్కలదేవి శ్రీనివాస్, కన్నెకంటి శ్రీనివాసచారి, దండ మల్లికార్జున్, కొండూరు సత్తయ్య, ఎదురుగట్ల యాదగిరి, పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, కోమటి సోమయ్య, ఎండి.యూసుబ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక యంత్రాంగం ద్వారా పర్యవేక్షణ చేపట్టాలి

**బిబిబకాయి బిల్లులు చెల్లించకపోతే ఉద్యమ బాట,**

**బిబిజిల్లాలకు రెగ్యులర్ డిఈఓ లను నియమించాలి - టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి,**

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూన్ 30,**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ద్వారా కాకుండా ప్రత్యేక అధికారులు ద్వారా పర్యవేక్షణ చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు. సోమవారం మండలంలోని రాజోలు జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో టీఎస్ యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాలల తనిఖీకి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి తనిఖీలు చేయించాలని అన్నారు. బకాయి బిల్లులు సకాలంలో చెల్లించకపోతే ఉద్యమాలు చేసేందుకు త్వరలో కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. పాఠశాలల పర్యవేక్షణకు డీఈవోలు డిప్యూటీ ఈఓ లు ఎంఈఓ ల తోటి పర్యవేక్షణ కమిటీ వేసి తనిఖీలు చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులు లేక ఖాళీలుగా ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ప్రాథమికొన్నత పాఠశాలల పర్యవేక్షణకు ఎంఈఓ తో పాటు ప్రత్యేక అధికారి నియమించి పర్యవేక్షణ చేయించాలని ప్రభుత్వానికి సూచచారు. ప్రతి రెవెన్యూ డివిజన్ కి ఒక ఉపవిద్యాధికారిని నియమించి ప్రాథమిక ఉన్నత పాఠశాలలను జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను తనిఖీ అధికారులుగా నియమించినట్లయితే ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. గతంలో మండల రిసోర్స్ పర్సన్ గా ఉపాధ్యాయులను నియమించినప్పుడు ఉపయోగం లేకుండా పోయిందని అలాంటి ఆలోచనలు చేయకుండా ప్రత్యేక అధికారులను నిర్మించడమే ప్రధానమని అన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే క్లియర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి మంజుల. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్. మండల ప్రధాన కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్. ఉపాధ్యాయులు ఏ రమ్య. ఎస్.కె అస్మత్ పాషా. డి ఎస్ శ్రీనివాస్. భవాని. విజయ రాణి. దయ సబిత. సుభాషిణి. తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత నిరసన దీక్ష

**ఎస్.కె చాంద్ - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు**

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 29**
రామన్నపేట మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ ఎదురుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు రామన్నపేట మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత నిరసన దీక్ష కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాని కిముఖ్యఅతిథిగా హాజరైనరాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఈ సభకు అధ్యక్షత వహించగా ఎస్.కె చాంద్ ఉద్యమకారులకు పూలదండలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు. అంజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలము 25 వేల రూపాయలు పెన్షన్అంశమును మేనిఫెస్టోలో చేర్చినారు తక్షణమే తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులు పించన్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ఎస్.కె చాంద్ మాట్లాడుతూ రామన్నపేట మండలం అంటే తెలంగాణ ఉద్యమకారులకు పుట్టినిల్లు లాంటిదని నాడు తెలంగాణ ఉద్యమం కొరకు పోరాటం చేసిన వారు నేడు కొంతమంది అమరులు అయినారు వారికి కూడా ప్రభుత్వం వారి యొక్క డిమాండ్లను నెరవేర్చాలనిమండల వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను గుర్తించివారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి ఉద్యమం అనంతరంనష్టపోయిన ఉద్యమకారులకుచనిపోయిన ఉద్యమకారులైననారపాక మల్లయ్య ,సాల్వేర్ వెంకటేశం మహ్మద్ అలీ ,రషీద్,కళింగ రాజు మోటే అంజన్న గడ్డం స్వామి ఏలూరు కుమారస్వామి తదితర కుటుంబాలను గుర్తించి లని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, సీనియర్ తెలంగాణ ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్య తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు నియోజకవర్గ సాధన సమితి నాయకులు రెబ్బాసు రాములుమాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రామన్నపేటలో 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల శంకర్ రామన్నపేట బోగారం మాజీ ఉపసర్పంచ్ ఉద్యమ నాయకులు ఎండి ఇమామ్ సాబ్ ఉద్యమ నాయకులు ఎండి యాకూబ్ఆముదం శ్రీను మేడి కృష్ణతదితరులు పాల్గొన్నారు



## మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

# అక్రమ అరెస్ట్‌ను ఖండించిన తాత గణేష్

**బయ్యారం,తోవ్వ,జూన్ 30.**
సీతారామ ప్రాజెక్టు నీళ్ళు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు ఇల్లందు నియోజక వర్గం నుండి చలో పూసుగూడెం నిరసన కార్యక్రమానికి తరలివెళ్లిన ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు సిలివేరి సత్యనారాయణతో కలిసి సీతారామ పంప్ హౌస్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఖమ్మం జిల్లాకు నీళ్లను తరలించకపోయే దౌర్జన్యన్ని నిరసిస్తూ భద్రాది కొత్తగూడెం జిల్లాకు నీళ్ల అందజేయాలనే పుసుగూడెం పంప్ హౌస్ వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండా ప్రధానం చేసే కార్యక్రమాన్ని మధ్యలో అడ్డుకొని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడంపై బయ్యారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ తీవ్రంగా ఖండించారు.



## నల్గొండ డిసిసి అధ్యక్ష పదవి ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలి

**ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి**



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 29**
ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండేటి మల్లయ్య కు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని సోమవారం ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేయడంతో పాటు గతంలో జడ్పిటిసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .తరువాత నకిరేకల్ పార్టీని భజ స్కందాలపై మోస్తూ ,ఎన్నో సేవలు చేశారు. గత ఎన్నికల్లో నకిరేకల్ నుండి కాంగ్రెస్ టికెట్ ఆశించారు కానీ జరగలేదు. దాంతో అధిష్టానం రానున్న రోజుల్లో సముచితమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం పనిచేశారు .మూడున్నర దిశాబ్దాలుగా అతను కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు .ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొండేటి మల్లయ్య కు డిసిసి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి కోరారు.

## 3 వ మహాసభలను విజయవంతం చేయండి

**బిబి.జూలై 5, 6 తారీకుల్లో జిల్లా సిపిఐ మూడవ మహాసభలు,**

**బిబిమహాసభకు అతిరథ మహారథులు హాజరు,**

**బిబివందేళ్ళ చరిత్ర కలిగిన కమ్యూనిస్ట్ పార్టీ,**

**ఆత్మ చైర్మన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూన్ 30,**
మహబూబాబాద్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆత్మ చైర్మన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ జూలై నెల 5, 6 తారీకుల్లో కురవి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ అని అన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో స్థాపించిన పార్టీ అంచలంచలుగా దేశం మొత్తం భారత కమ్యూనిస్టు పార్టీ వ్యాపించి ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ వచ్చిందని ఆయన అన్నారు. నిరుపేదలు ఎక్కడుంటే కమ్యూనిస్టు పార్టీ అక్కడ ఉంటుందని అక్కడ ఎర్రజెండా నీడన అందరూ క్షేమంగా ఉంటారని ఆయన అన్నారు. కష్టజీవుల రాజ్యమే రావాలని లక్ష్యంతో ప్రారంభించిన పార్టీ నేడు అదే విధంగా పనిచేస్తుందని అన్నారు. ప్రజల తరఫున ప్రజల క్షేమం కోసం బడుగు బలహీన వర్గాల కోసం అటడుగున వర్గాలు కోసం గూడు లేని పేద ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ వారికి అండగా ఎర్రజెండా నిలబడుతుంది అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలో పదవుల కోసం ఆశించకుండా ప్రజల కోసమే పని చేస్తున్నామని తెలిపారు. భారతదేశంలో అనేక పోరాటాలు చేసి అనేక చట్టాలు తెచ్చే విధంగా సిపిఐ పార్టీ కృషి చేసిందని అన్నారు. వెట్టి చాకిరి నుంచి బడుగు బలహీనవర్గాలు పేద ప్రజలను విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే చెందిందని తెలిపారు. భూస్వాముల వద్ద ఉన్న భూములను పేద ప్రజలకు పంచిపెట్టేదాకా వదలకుండా పట్టు విడవకుండా పేదల ప్రక్షాళన నిలబడి వారికి భూమిని పంచి ఇచ్చి ఘనత భారత కమ్యూనిస్టు పార్టీది అని అన్నారు. ముఖ్యఅతిథిలుగా డోర్నకల్ శాసనసభ్యులు శాసనసభ ఉపసభాపతి డాక్టర్ రామచంద్రనాయక్. భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర నాయకులు తక్కెలపల్లి శ్రీనివాసరావు. పాల్గొంటారని తెలిపారు. మహాసభలకు మేధావులు, పార్టీ నాయకులు, పార్టీ అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.

## టీఎంజేప జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడుగా చంద శ్రీనివాస్...ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్..**



**నెల్లికుదురు-న్యూస్**
తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్(టి ఎంజెఏ)ద్వితీయ వార్షికోత్సవం మండల కేంద్రంలోని ప్రగతి పబ్లిక్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎంజెఏ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా అనుకున్నారు. నూతన అధ్యక్షుడిగా తిరిగి రెండవసారి చందా శ్రీనివాస్ (మహబూబాబాద్) ,ప్రధాన కార్యదర్శిగా బేతమల్ల సహదేవ్(కురవి), గౌరవ అధ్యక్షులుగా బొడ్డు అశోక్(నెల్లికుదురు), ఉపాధ్యక్షులుగా గాజుల రవి(కేసముద్రం), గండమల్ల రోశయ్య(కురవి), అనపర్తి వీరన్న(దంతాలపల్లి), బేతమల అశోక్(నరసింహుల పేట),సహాయ కార్యదర్శిలు గా బండ రాజ్ కుమార్( మహబూబాబాద్) ,గండమల్ల రామకృష్ణ( మహబూబాబాద్),మెర్గు సంజీవ(మరిపెడ), కోశాధి కారిగా సందా అనిల్(నెల్లికుదురు), అధికార ప్రతినిధి దార్ల భాస్కర్(ఇనుగుర్తి), ప్రచార కార్యదర్శులుగా కొప్పుల శ్రీనివాస్(కురవి), చదల యాకాంతం (నెల్లికుదురు),సలహాదారులుగా గులగట్టు దాసు(దంతాలపల్లి),పల్లె యాకాంతం(తొర్రూర్), చిలువేరు ఉపేందర్(నరసింహుల పేట)ల తోపాటు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

## మండల విద్యాశాఖ అధికారి ఏ రామదాస్



**తొవ్వ,నెల్లికుదురు జూన్ 30**

మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ మధ్యాహ్న భోజనం తయారీదారులను ఆదేశించారు. మండల కేంద్రం నెల్లికుదురు తోపాటు ఆలేరు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సోమవారం ఎంఈఓ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, భోజనం తయారు చేసేటప్పుడు పరిశుభ్రత పాటించాలని సూచించారు. భోజనం తయారు చేయడంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడిన ఏజెన్సీ లపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం ఆయా పాఠశాలల్లో విద్యార్థుల ఉపాధ్యాయుల రిజిస్టర్ లను పరిశీలించి, తరగతి గదిలో పాఠ్యాంశాల బోధనా తీరుపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదుల్లో బోధన వినూత్న పద్ధతిలో కొనసాగించినప్పుడు విద్యార్థులు పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుంటారని అన్నారు ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు ఎఫ్ఆర్ఎస్ ఎండిఎం ఆన్లైన్ తూచా తప్పకుండా సకాలంలో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి మంజూరైన రెండవ జత ఏకరూప దుస్తువుల క్లాత్ ను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైదులు పాష, ఉపాధ్యాయులు ఉపేందర్, పుష్పనీల, మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ ఎం సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్, సిఆర్పిలు ఏ. భాస్కరరావు, బీ.వీరస్వామి, బి కవిత తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు కాల్వల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి

## -సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.

**య్యారం,తోవ్వ,జూన్ 30.**

బయ్యారం పెద్ద చెరువు కాలువల మరమ్మతు విషయంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు విమర్శించారు .మండలంలోని బయ్యారం పెద్ద చెరువు కాలువలను రైతులతో కలిసి కోటగడ్డ సమీపంలో తునికి కాల్వను సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వలకు గండ్లు పడి కాల్వలలో పిచ్చి చెట్లు గడ్డి పెరిగి నీళ్ళు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు.వర్షాలకు ముందే గండ్లు పూడ్చాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించారని,ఇప్పుడు వర్షాలు పడటంతో కాలువలలో నిలువెత్తు పిచ్చి చెట్లు,గడ్డి పెరిగి కాలువలు అడవిలా తయారయ్యాయని అన్నారు.రైతులు,రైతు సంఘాల నాయకులు కాలువల మరమ్మతుల విషయమై పదే పదే అధికారులను కలిసి మొరపెట్టుకుంటున్నా, ఆందోళనలు చేస్తున్నా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చీమకుట్టి నట్టు కూడా లేదని అన్నారు. వర్షాలకు ముందే చేయాల్సిన కాల్వల పనులు సకాలంలో చేయకుండా చెరువు అలుగు పడి కాల్వల నిండా నీరు చేరిన తర్వాత జేసీపీలతో పనులు చేయటం వలన ఎలాంటి ఉపయోగం వుండదన్నారు. ఇప్ప టికైనా వెంటనే కాల్వలలో కలుపు మందు పిచికారీ చేయించి,గండ్లు పూడ్చాలని వారు డిమాండ్ చేశారు.ఏప్రిల్ మే నెలల్లో ఉపాది హామీ పథకంలో కాల్వల పనులు చేసి వుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదని, ఇప్పటికైనా అధికారులు స్పందిం చకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు నూతక్కి భూషణ్ రావు,మాధంశెట్టి నాగేశ్వరరావు,నూతక్కి మధుసూధనరావు,గోగినేని రాజబాబు,నంబూరి రామకృష్ణ,బ్రహ్మానందం, వేములపల్లి రాజు,నర్సింహారావు ,శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జూన్ 30**

ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శాంతియుత దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ దీక్ష శిబిరానికి మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి,సిపిఐ కార్యదర్శి చలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, బొడిగె సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు ఐటి పాముల ప్రభాకర్, పబ్బు స్వామి గౌడ్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు దుబ్బ దానయ్య,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల యాదగిరి, మండల అధ్యక్షుడు కూచిమల్ల నాగేష్ , రాపోలు పవన్ కుమార్ ,బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,సంఘాల నాయకులు హాజరై సంఘీభావం తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేం తవరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి,సీలోజు శ్రీరాములు,కదిరేని స్వామి, ఐటిపాముల పుష్ప,ఎక్కలదేవి శ్రీనివాస్, కన్నెకంటి శ్రీనివాసచారి,దండ మల్లికార్జున్, కొండూరు సత్తయ్య, ఎదురుగట్ల యాదగిరి, పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, కోమటి సోమయ్య, ఎండి.యూసుబ్ తదితరులు పాల్గొన్నారు.




# నల్గొండ డిసిసి అధ్యక్ష పదవి ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలి

## ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 30**

ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండేటి మల్లయ్య కు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని సోమవారం ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేయడంతో పాటు గతంలో జడ్పిటిసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .తరువాత నకిరేకల్ పార్టీని భజ స్కందాలపై మోస్తూ ,ఎన్నో సేవలు చేశారు. గత ఎన్నికల్లో నకిరేకల్ నుండి కాంగ్రెస్ టికెట్ ఆశించారు కానీ జరగలేదు. దాంతో అధిష్టానం రానున్న రోజుల్లో సముచితమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం పనిచేశారు .మూడున్నర దశాబ్దాలుగా అతను కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు .ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొండేటి మల్లయ్య కు డిసిసి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి కోరారు.



# నిరుపేద కుటుంబానికి చేయూత

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి బీజూన్ 30**

14700 రూపాయలు అందజేసిన బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులురామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు అండగా నిలిచారు.గ్రామానికి చెందిన నోముల రవి వర్మ (యాదయ్య ) ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబానికి చేయూత గా 14700 రూపాయలు సోమవారం వారి భార్య కు బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షులు నోముల స్వామి ప్రధాన కార్యదర్శి ముత్యాల శివకుమార్, ఉపాధ్యక్షులు చిప్పలపల్లి స్వామి, నోముల శ్రీరాములు, ముత్యాల సాయిలు, చిప్పలపల్లి లక్ష్మయ్య, నోముల లింగయ్య,నోముల రామలింగయ్య, నోముల సుదర్శన్,నోముల లక్ష్మణ్, చిప్పలపల్లి రవీందర్, నోముల మురళి, చిప్పలపల్లి రాములు,నోముల నరేష్, నోముల యాదగిరి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఎంజేపీ గురుకులంలో మాదిరి ఎన్నికల నిర్వహణ



**రంగారెడ్డి, చేవెళ్ల జూన్ 30**

మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో ప్రజాస్వామ్య భావన రావడం కోసం భారత ప్రభుత్వ ఎన్నికల విధానాన్ని అనుసరిస్తూ,అవి ఏ విధంగా నిర్వహించబడతాయో పూర్తి అవగాహన కలిగించే విధంగా సాంఘిక శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో స్కూలు మరియు కళాశాల స్థాయిలో విద్యార్థి నాయకులను ( సిపిఎల్,ఎస్పిఎల్) ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ముఖ్య అధికారిగా ప్రిన్సిపాల్ జంగం నరేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులు పారదర్శకమైన నీతి నిజాయితీ కలిగిన వారిని ఎన్నుకోవడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ లింగస్వామి, పీడీ శ్రీనివాస్,పిఓ గణేష్, ఉపాధ్యాయులు, రమేశ్, నాందేవ్, మణిమాల,కృష్ణవేణి, నిర్మల,అనిత అస్మా, సుమలత,భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో

# శాంతియుత నిరసన దీక్ష

**ఎస్.కె చాంద్ - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు**



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 30**

రామన్నపేట మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ ఎదురుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు రామన్నపేట మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత నిరసన దీక్ష కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైనరాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఈ సభకు అధ్యక్షత వహించగా ఎస్.కె చాంద్ ఉద్యమకారులకు పూలదండలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు.అంజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలము 25 వేల రూపాయలు పెన్షన్అంశమును మేనిఫెస్టోలో చేర్చినారు తక్షణమే తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులు పించన్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ఎస్.కె చాంద్ మాట్లాడుతూ రామన్నపేట మండలం అంటే తెలంగాణ ఉద్యమకారులకు పుట్టినిల్లు లాంటిదని నాడు తెలంగాణ ఉద్యమం కొరకు పోరాటం చేసిన వారు నేడు కొంతమంది అమరులు అయినారు వారికి కూడా ప్రభుత్వం వారి యొక్క డిమాండ్లను నెరవేర్చాలనిమండల వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను గుర్తించివారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి ఉద్యమం అనతరంన ష్టపోయిన ఉద్యమకారులకుచనిపోయిన ఉద్యమకారులైన నారపాక మల్లయ్య ,సాల్వేర్ వెంకటేశం మహ్మద్ అలీ ,రషీద్,కళింగ రాజు మోటే అంజన్న గడ్డం స్వామి ఏలూరు కుమారస్వామి తదితర కుటుంబాలను గుర్తించి లనితెలిపినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, సీనియర్ తెలంగాణ ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్య తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు నియోజకవర్గ సాధన సమితి నాయకులు రెబ్బాసు రాములుమాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రామన్నపేటలో 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల శంకర్ రామన్నపేట బోగారం మాజీ ఉపసర్పంచ్ ఉద్యమ నాయకులు ఎండి ఇమామ్ సాబ్ ఉద్యమ నాయకులు ఎండి యాకూబ్ఆముదం శ్రీను మేడి కృష్ణతదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ సందర్భంగా తన దాతృత్వాన్ని చాటుకున్న సంకా బద్రి నారాయణ



**తొవ్వ, కేసముద్రం, జూన్ 30:**

మండలంలోని మాధవాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియ పి ఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అయినటువంటి సంకా బద్రి నారాయణ తన పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వలబోజు స్నేహలత మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తోడుసు వీరలక్ష్మి కి పాఠశాల అభివృద్ధి మరియు విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా 50 వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ , “తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ పాఠశాలకు ఉంటాయని, విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం సంకా బద్రి నారాయణ ను బంగారు ఉంగరంతో మరియు శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారితో ఉన్న అనుబంధాన్ని మరియు అనుభవాలను పంచుకున్నారు. ఏ ఏ పి సి చైర్మన్ వీరలక్ష్మి మాట్లాడుతూ మా గ్రామ పాఠశాలను యు పి ఎస్ నుండి ఉన్నత పాఠశాల గా ఉన్నతీకరణ కొరకు తీవ్ర కృషి చేసి హైస్కూల్ గా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబు రెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బారాస, నేతలు కార్యకర్తలు అధైర్య పడొద్దు.. అన్ని విధాల ఆదుకుంటా

### బ్రాహ్మణ కొత్తపల్లి, బొడ్లాడలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్




**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 30**

బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు అధైర్య పడవద్దని, పార్టీ అన్ని విధాల కాపాడుకుంటుందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నేతలు కార్యకర్తలకు భరోసా కల్పించారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి, బొడ్లాడ గ్రామాల్లో ఇటీవలే బ్రాహ్మణ కొత్తపల్లిలో బారాస డివిజన్ ఉపాధ్యక్షులు చిర్రా యకాంతం గౌడ్ నానమ్మ శతాధిక వృద్ధురాలు చిర్ర సత్తెమ్మ మృతి చెందడంతో పాటు అదే గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల ప్రభాకర్ ఇటీవలే ప్రమాదవశాత్తు గాయపడడంతోపాటు పాత్రికేయుడు పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని మండల నేతలు బత్తిని అనిల్ గౌడ్, వెన్నాకుల శ్రీనివాస్, వీరగాని మల్లేశం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లు మురళి యాదవులతో కలిసి ఆయా కుటుంబాలను పరామర్శించారు. అదేవిధంగా బొడ్లాడ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు నందారపు రామచంద్రయ్య గౌడ్ ను పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన నుంచి ప్రతి అంశంలో తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి కార్యకర్తను శక్తి వంచన లేకుండా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. పేదల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే తన లక్ష్యమన్నారు. మండల కేంద్రంలో కిడ్నీ సంబంధిత వ్యాధి తో బాధపడుతున్న డయాలసిస్ పేషంట్లకు త్వరితగతిన బయాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. ఈ పరామర్శలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, మండల కోఆప్షన్ మాజీ సభ్యులు ఎండి రెహమాన్, శ్రీరామగిరి సహకార సంఘం వైస్ చైర్మన్ బొజ్జా నాయక్, సుద గాని ఉపేందర్ గౌడ్, అజీమ్, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు

# సిపిఐ వలిగొండ మండల కార్యదర్శిగా సలిగంజి వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నిక

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జూన్ 30**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా సలిగంజి వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనారు .ఆదివారం నర్సాపురంలో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన 14వ మండల మహాసభలో సలిగంజి వీరస్వామి ని నూతన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో 23 మంది కౌన్సిల్ సభ్యులు 9 మంది కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సహా కార్యదర్శిగా ఎల్లంకి మహేష్ ని ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతానికి ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించుకోవడానికి అభ్యర్థుల



విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు. మండలంలో ప్రధాన సమస్య అయిన సాగునీటి కోసం త్రాగునీటి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తామని వాటిని సాధించే వరకు పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు , యానాల దామోదర్ రెడ్డి, బోడ సుదర్శన్, సత్యనారాయణ, ఇమ్రాన్ , ఎలగందుల అంజయ్య, బండి జంగమ్మ, కి మండల కార్యవర్గ సభ్యులకు కౌన్సిల్ సభ్యులకు పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన టెక్నాలజీతో దంత వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందినియం

### కార్పొరేషన్ చైర్మన్ కలవ సుజాత గుప్తా



**తొవ్వ, జూన్ 30. నల్గొండ:**

నల్లగొండ పట్టణంలో నూతన టెక్నాలజీతో అద్విక్ దంత వైద్యశాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని ఆర్యవైశ్య రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ కలవ సుజాత గుప్త అన్నారు. దంత వైద్యులు డాక్టర్ యామ అజయ్ కుమార్, డాక్టర్ యామ వైష్ణవి ల తో కలిసిజిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన నూతన వైద్యశాలను సోమవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కొత్త టెక్నాలజీతో డెంటల్ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు.నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా నల్గొండ పట్టణానికి వచ్చి దంతా చికిత్సలు చేయించుకోవాలని అన్నారు.హాస్పిటల్ ను అల్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. మూడు రోజుల్లోనే పిక్కుడు దంతాలను అమర్చి టెక్నాలజీ అద్విక్ డెంటల్ క్లినిక్ లో ఉందన్నారు.అనంతరం ఆమెను హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యమా కవిత దయాకర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, యమా మురళి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు సూరెడ్డి సరస్వతి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య



**తొర్రూర్ జూన్ 30**

తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు తాళ్ల మల్లయ్య అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో, అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు, శాంతియుత దీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మలుదశ ఉద్యమంలో నీళ్లు నిధులు నియామకాలు అంటూ సాగిన పోరాటంలో అనేక మంది ఉద్యమకారులు బలిదానాలు పోరాటాలు చేయడం మూలంగానే తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 14 సంవత్సరాలు పోరాటం చేసిన ఉద్యమకారులను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి ఉద్యమకాలను సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా దోపిడికి గురిచేసిందన్నారు. అనంతరం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని గుర్తించి పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు మండల కేంద్రాలలో 240 గజాల జాగను నెలకు 25 వేల పెన్షన్ను అందిస్తామని ఎన్నికల్లో ప్రచారం చేసిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయక కాలయాపన చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పందించి తెలంగాణ మలిదశ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యమకారులకు న్యాయం చేకూర్చాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ఉద్యమకారుల యొక్క సత్తా ఏంటో స్థానిక ఎన్నికల్లో రుచి చూడాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధ్యక్షులు, అనపురం వెంకన్న గౌడ్ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, నాయకులు వేల్పుల వెంకన్న విద్యాసాగర్, దామోదర్ సురేష్ వేల్పుల అశోక్ రెడ్యా నాయక్ ఎం వెంకన్న దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల వ్యాప్తంగా నిలిపివేసిన బస్సులను పునః ప్రారంభించాలి

### వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జూన్ 30**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ, వలిగొండ మండల వ్యాప్తంగా గతంలో నడిపిన బస్సులన్నీ పునర్ ప్రారంభించాలి ఒకవైపు నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై తరగతులు నడుస్తూ ఉంటే గ్రామాల్లో ఉన్న పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుల రీత్యా వలిగొండ పట్టణానికి రావాలంటే బస్సులు లేక ఆటోల రావాల్సి వస్తోంది, మరి కొంతమంది విద్యార్థులు కళాశాలకు పాఠశాలకు రాకుండా ఇంటికాడనే ఉండి చదువులు కూడా మానేసి పరిస్థితి ఏర్పడుతుందని, వెంటనే ప్రభుత్వం పొద్దుటూరు ఏదుళ్ళగూడెం, పులిగిల్ల వలిగొండ బస్సులను తిరిగి ప్రారంభించాలన్నారు. అదేవిధంగా మండలంలో అనేక గ్రామాలకు గతంలో నడిచిన బస్సులను నిలిపివేయడం ద్వారా జిల్లా కేంద్రాల్లో ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులకు విద్య దూరమయ్యే పరిస్థితి ఉన్నది ప్రభుత్వం వెంటనే మండల వ్యాప్తంగా బస్సులు నడపకపోతే ఎస్ఎఫ్ఐగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మైసోల్ల నరేందర్, సాయి ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు లేవని ఆరోపించిన నోముల భరత్ ఆరోపణలు



**తొవ్వ, జూన్ 30. నల్గొండ :**

నల్లగొండ పట్టణంలో నేడు కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే లో పాల్గొని నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అర్హులైన నిరు పేదలకు మెదటి విడుతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చి అనంతరం ప్రెస్ లో మాట్లాడిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని నిరుపేదలైన వారికి ఎలాంటి పథకాలు ఇంతవరకు అందలేదని ఎల్ వన్ ఎల్ టు ఎల్ త్రీ ఈ మూడు విడుదల లిస్ట్ ఉందని అధికారులు చెప్పడంతో ఎల్ వన్ లిస్టులో వచ్చిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఫస్ట్ లిస్టులో వచ్చిన ఇప్పుడు వాళ్ల పేర్లు లేవని అధికారులు చెప్పడంతో ఈరోజు నల్లగొండలో జిల్లా కలెక్టర్ గారిని కలిసి పూర్తి వివరణ ఇవ్వవలసిందిగా తెలిపారు నల్లగొండ జిల్లా కలెక్టర్ కూడా ఎన్నిసార్లు ఫోన్ చేసినా మా ఫోన్ స్పందించకపోవడం ఆమె కాంగ్రెస్ కార్యకర్త అని తీవ్ర విమర్శలు చేశారుఇప్పటివరకు మా నాయకులు ఎంతమంది ఫోన్ చేసినా కూడా ఒక్కసారి కూడా ఫోన్ లిఫ్ట్ చేయని నల్లగొండ జిల్లా కలెక్టర్ అని తీవ్రంగా మండిపడ్డారునల్లగొండలో అభివృద్ధి చూసుకున్నట్లయితే కేసీఆర్ పూర్తి అభివృద్ధి చేసి నలగొండ జిల్లా అని రాష్ట్రంలో ఒక ఉన్నతమైన జిల్లాగా రూపొందించారని తెలిపారు కాంగ్రెస్ వాళ్ళు ఇంతవరకు ఎలాంటి పనులు చేయలేదు ఇప్పటివరకు వాళ్లు మాట్లాడుతున్న తీరు చాలా బాధాకరంగా ఉందని రాష్ట్ర సీఎం మమ్ములను నమ్ముతలేరు మమ్ములను దొంగలుగా చూస్తుంద్రు అని అలా మాట్లాడడం చాలా అవమానమని తెలిపారు ఇప్పుడు ప్రాంతీయ ఎన్నికలు వస్తున్న సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ చాపకింద నీరు లాగా చేస్తామని హామీలు ఇస్తూ ఇప్పటివరకు తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తుందని తెలిపారు

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి

### మండల ఉద్యమకారుల అధ్యక్షులు లాలు




**తొవ్వ, నర్సింహులపేట, జూన్. 30**

కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారులు నర్సింహులపేట మండలకేంద్రం అంబేద్కర్ సెంటర్ లోని గ్రామపంచాయతీ ముందు సోమవారం శాంతియుత దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా లాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇస్తామన్న 250 చదరపు గజాల స్థలము, ఇంటి నిర్మాణానికి రూపాయలు 10 లక్షల ఆర్థిక సహాయం, పెన్షన్, హెల్త్ కార్డులు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తక్షణమే అమలు చేయాలని లేదంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమ్మెట సమ్మయ్య అంబరీష, లాలు , తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు**

**బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి - అడిషనల్ ఎస్పీ జీ రమేష్**




**తొవ్వ,జూన్ 30.నల్గొండ :**
నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదేవిధంగా జులైలో ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము అని అడిషనల్ ఎస్పీ గారు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారి సూచనలతో ఏర్పాటు చేసిన ఆపరేషన్ ముస్కాన్-%శ×% సమావేశ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా మూడు సబ్ డివిజన్ పరిధిలో మూడు టీమ్ లుగా ఏర్పాటు చేసి ఈ యొక్క ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన/వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో, వివిధ కంపనిలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హెూటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చరించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలి అని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని కోరినారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ, అస్సిస్టెంట్ లేబర్ ఆపిసర్ కృష్ణవేణి, ఏ. హెచ్. టి. యు ఎస్.ఐ రంగా రెడ్డి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పణంగా పెట్టి తెచ్చుకున్న రాష్ట్రంలో విలువెక్కడ

**-బీఆర్ఎస్ మోసం చేసిందని కాంగ్రెస్ ని గెలిపిస్తే ఎం ఇచ్చారు - టియూఎఫ్ నాయకులు జడ సత్యనారాయణ**

**తొవ్వ, గార్ల జూన్ 30**
ప్రాణాలను సైతం పణంగా పెట్టి సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యమకారులకు గుర్తింపు లేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు జడ సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక నెహురు సెంటర్ లోని అమరవీరుల వద్ద ఏర్పాటుచేసిన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడుతూ లాఠీ తూటా దెబ్బలకు ఎదురొడ్డి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ని నమ్మి బిఆరెస్ కి పట్టం కడితే 10ఏళ్ళు పాలించి ఉద్యమకారులను మోసం చేశారని ఆయన ఆరోపించారు. వారి మోసాన్ని ఎండగట్టి ఉద్యమకారులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి వారికి పట్టం కడితే ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఏడాది గడిచినా ఇప్పరికి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని అన్నారు. ఉదయమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేకపోతే ఆనాడు మద్దతు ఇచ్చి గెలిపించుకున్నట్టే ఈనాడు వ్యతిరేక ఉద్యమాలకు మరోసారి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ప్రతీ ఉదయమకారునికి 250గజాల ఇంటి స్థలం అందించి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని, 25000పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కోమరాజు జగదీష్ గార్ల మండల అధ్యక్షులు ఎస్ కే జానీ మియా గార్ల టౌన్ అధ్యక్షులు దార్ల మల్లిబాబు, గౌని మల్లేశం, గౌరీ భద్రయ్య, జహంగీర్, యాకూబ్ పాషా, భూక్యా శీను, సర్వర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతిచ్చిన వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, బిజెపి విమల్ కుమార్ జై,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్,పానుగంటి రాధ కృష్ణ, సిపిఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, రామకృష్ణ, సిపిఐ నాయకులు కట్టబోయిన శ్రీనివాస్, జంపాల వెంకన్న,టిడిపి నాయకులు కత్తి సత్యం, ఉద్యమకారులకు సంఘీభావం తెలిపినారు




# వరి నారు మడులను, పత్తి పంటలను పరిశీలించిన ఏ ఓ వినయ్ కుమార్



**తొవ్వ, నర్సింహులపేట, జూన్. 30**
మండలంలోని బక్కతండ, బాసు తండా మరియు జయపురం గ్రామాలలో వరి నారుమళ్ళను సోమవారం మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో వరి నారుమడి దశలో ఉందని, ఈ దశలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గట్లపై కలుపు లేకుండా చూసుకోవాలని, గట్లను మరీ వెడల్పుగా కాకుండా సన్నగా చేసుకోవడం వలన ఎలుకలు బెడదను కొంతవరకు తగ్గించవచ్చని తెలిపారు. పొలాన్ని ఎత్తు పల్లాలు లేకుండా సమానంగా చదును చేసుకొని నీరు పెట్టి వారం రోజులు ఆరనివ్వాలి, ఇలా చేయడం వల్ల గత పంట తాలూకా గింజల వలన బెరకులు రాకుండా ఉంటాయి. నారుమడిలో కాండం తొలిచే పురుగు నివారణకు 1.5 గ్రాముల ఎసిఫేట్ లేదా 2 మిల్లీలీటర్ల క్లోరోపైరిఫాస్ ను లీటర్ నీటికి కలిపి ఉపయోగించాలి. నారు పీకే వారం రోజుల ముందు ఐదు సెంట్ల నారుమడికి 800 గ్రాముల నుండి 1000 గ్రాముల కార్బో ఫ్యూరాన్ 3జీ గుళికలు చల్లాలి. నారుమడి పెంచే సమయంలో అధిక వర్షాలు ఉన్నట్లయితే హెక్సా కొనాజోల్ 2 మిల్లీలీటర్లు లేదా 1 మిల్లీలీటరు ప్రొపికొనజోల్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయడం వల్ల నారు ద్వారా వచ్చే తెగుళ్లను అరికట్టవచ్చు అని తెలిపారు. అనంతరం పత్తి పంటను సందర్శించారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీను, నెల్లికుర్తి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం సేవా కార్యక్రమాలే లక్ష్యంగా కృషి చేయాలి

**లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి.**

**తొర్రూరు లయన్స్ నూతన కార్యవర్గ ప్రమాణ శ్రీకారం.**



**తొర్రూరు జూన్ 30**
నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన తొర్రూరు లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గం సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు సాగాలని లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన 38వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి గారు హాజరై లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారి సేవలు అమోఘమని, 320, మల్టిపుల్ లోనే తొర్రూర్ కి ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉన్నదని పర్యావరణాన్ని పరిరక్షించుట క్యాన్సర్ నిర్మూలన, అంగర్ రిలీఫ్ సమాజం కొరకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు లయన్స్ ఇంటర్నేషనల్ ఆదేశాలు కనుగుణంగా సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. మొదటగా నూతన కార్యవర్గం అధ్యక్షులుగా లయన్ డాక్టర్ రామ నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా లయన్ రవీందర్ రెడ్డి, కోశాధికారిగా లయన్ శ్రీనివాసు చేత రెండవ జిల్లా ఉప గవర్నర్ లయన్ పుట్ట హరి కిషన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించి వారి బాధ్యతలను గుర్తు చేశారు. మొదటి ఉప జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనేది ఇంటర్నేషనల్ స్థాయిలో అనేక క్లబ్బులను కలిగి ఉండి లయన్స్ యొక్క లక్ష్యం సమాజ సేవ అని నూతన కార్యవర్గాన్ని అభినందించి జిల్లాలోని మొదటి స్థాయిలో ఉండేటట్లు ఎక్కువ సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. పూర్వ జిల్లా గవర్నర్ లయన్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ జిల్లాలోని తొర్రూర్ లయన్స్ కి ఎంతో పేరు ఉన్నదని, ఈ నూతన కార్యవర్గాన్ని అభినందించి సేవా కార్యక్రమాలు బాగా చేయాలని అధ్యక్షులు లయన్ రామ నర్సయ్య ను కోరారు. తొర్రూర్ చార్టర్ ప్రెసిడెంట్, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గంను అభినందించి అత్యధిక సభ్యత్వమును కలిగి సేవా కార్యక్రమాలలో ముందున్న లైన్స్ క్లబ్ ను అభినందించారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు లయన్ డాక్టర్ రామ నరసయ్య వారి యొక్క అంగీకార ప్రసంగంలో నన్ను అధ్యక్షునిగా నియమించినందుకు లైన్స్ క్లబ్ తొరూరు వారికి ఎంతో రుణపడి ఉంటానని నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్లబ్ యొక్క పేరు ప్రతిష్టలు కాపాడుతానన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షులు వెంటనే సేవా కార్యక్రమాల్లో భాగంగా బొడ్లాడ, ఖానాపురం గ్రామస్తులకు 100 గొడుగులు, అమ్మాపురం పేద వ్యక్తికి ఒక ఇస్త్రీ పెట్టెను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ పి డి జి సుధాకర్ రెడ్డి, లయన్ తుమ్మేటి వెంకటరెడ్డి, లయన్ శారద, లయన్ వెంకటరెడ్డి, లయన్ శ్రీదేవి లయన్ తమ్మెర విశ్వేశ్వరరావు, లయన్ యాదగిరి రెడ్డి, లయన్ వీరభద్రరావు, లయన్ కిరణ్ కుమార్, లయన్ రేగురి వెంకన్న లయన్ శివశంకర్ చార్టర్ మెంబర్లు క్లబ్బు సభ్యులు లయన్ లేడీ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్‌గా ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి

**హన్మకొండ జూన్ 30:**
హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ గా సీనియర్ న్యాయవాది ఎడవల్లి సత్యనారాయణరెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. వీరు హనుమకొండ జిల్లాలోని భూసంస్కరణల ప్రత్యేక కోర్టు మరియు మొదటి అదనపు జిల్లా కోర్టులో ప్రభుత్వం తరపున సివిల్ కేసులను వాదిస్తారని పేర్కొన్నారు. ఈ బాధ్యతల్లో వీరు మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారన్నారు. హనుమకొండ పట్టణానికి చెందిన న్యాయవాది సత్యనారాయణ రెడ్డి గత 35 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. జిల్లాలోని సీనియర్ క్రిమినల్ లాయర్ అర్శనపల్లి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ గా తన వృత్తి ప్రస్థానాన్ని ప్రారంభించిన సత్యనారాయణ రెడ్డి గతంలోనూ ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గాను నాలుగవ అదనపు ఫాస్ట్ ట్రాక్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గాను తన సేవలు అందించారు. తన నియామకానికి సహకరించిన వరంగల్ పచ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో అంకితభావంతో పని చేస్తున్న నా సేవలను గుర్తించి, నన్ను గౌరవించి నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రత్యేక ప్రభుత్వ ప్లీడర్ పదవిని సవ్యంగా నిర్వహించి ప్రభుత్వం తరపున వాదించి కేసుల పరిష్కారంలో చిత్తశుద్ధితో పని చేస్తానాని తెలిపారు.

**కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ ప్లీడర్లు**

హనుమకొండ జిల్లాకు జిల్లా భూసంస్కరణల ప్రత్యేక కోర్టు కమ్ మొదటి అదనపు జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ గా నియామకమైన ఎడవెల్లి సత్యనారాయణ, హనుమకొండ జిల్లా ప్రభుత్వ ప్లీడర్ కె నర్సింహారావు, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ కమ్ లేబర్ కోర్టు అదనపు ప్రభుత్వ ప్లీడర్ నూకల వెంకటరమణారెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146